


# తల మీద తల

భానుమతీ రామకృష్ణ



పూర్వజన్మలో పాపాలు చేసినవాళ్ళు నరకం అనుభవిస్తారంటారు! కాని, ఆ నరకం ఎక్కడో, ఎప్పుడో కాదట్రా కలికాలం గనక యిక్కడే అనుభవిస్తున్నారు అంటారు కొందరు...

ఆ నరకం అనేది వాళ్ళువాళ్ళు చేసే పాపాల్ని బట్టి వుంటుందని కూడా తేల్చారు పెద్దలు!

మాట సామెతకు ఎవరైనా దాహానికి మంచినీళ్లు అడిగితే ఇవ్వకపోతే బల్లై పుడతావు ఫో! అని బెదిరిస్తారు పెద్దవాళ్లు. ...అంటే యీ జన్మలో మనం చూసే బల్లులన్నీ పూర్వజన్మలో మంచినీళ్లివ్వని మనుషులే నన్నమాట!...

అసలు పూర్వజన్మలో ఏం పాపాలు చేశామో తెలీదు కదా! ఆ జన్మ బాపతు బాధలూ, అవిగాక యీ జన్మలో చేసుకొన్న పాపాలకు తక్షణం చెల్లించాల్సిన 'ఫ్యాక్టరీ వర్కర్స్' బత్తాలాంటి బాధలూ, 'ఇన్‌కమ్‌టాక్స్', 'సూపర్ టాక్స్,' 'అర్బన్‌టాక్స్', 'ప్రొఫెషనల్ టాక్స్', 'వెల్త్‌టాక్స్' ఆ టాక్స్, యీ టాక్స్ మనిషిని పీక్కుతింటున్నట్లు, పూర్వజన్మ పాపాలకూ యీ జన్మ పాపాలకూ కలిపి అనుభవించాల్సిన నరకబాధల లిస్టు పెద్దదైంది...

పోనీ పూర్వజన్మలో చేసిన బాధలు యీ జన్మలో అనుభవిస్తున్నట్లు యీ జన్మలో చేసిన పాపాలబాపతు నరక బాధలు వచ్చే జన్మకు అట్టేపెడితే కాస్త సుఖపవుతుంది గదా! అంటే 'ఊహూ' అలా వీల్లేదన్నాడు దేవుడు. కలికాలానికి తగ్గట్టు రూల్స్‌మార్చాడు...కాని ఒక్క అవకాశం యిచ్చాడు- పోయిన జన్మవీ యీ జన్మవీ కలిపి నరకబాధలు అనుభవించడానికి యీ జీవితం చాలకపోతే మిగిలిపోయిన బాపతు వచ్చే జన్మలో అనుభవించవచ్చు అని!...

కాస్తకూడా దయలేకుండా అన్ని బాధలూ యీ జన్మలోనే అనుభవించాలి అని ఎప్పుడైతే దేవుడు రూల్ పాస్ చేశాడో అప్పట్నుంచీ మనుషులలో దయాదాక్షిణ్యాలూ, పాపభీతీ నశించాయి...

ఆనాటినుంచీ ఆస్పత్రులు ఎక్కువైనాయి...వాటికి పోటాపోటీగా సినిమా స్టుడియో లెక్కువయినాయి.

కొత్త కొత్త రోగాలూ వింత వింత మందులూ వచ్చాయి. అలాగే కొత్త కొత్త నటీనటులూ వింత వింత విగ్గులు కూడా వచ్చాయి!

రోగాలతో బాధపడేవారికి మందులు యివ్వడం ఇంజక్షన్లు పొడవడం చూస్తూంటే వీళ్ళంతా పూర్వజన్మలో తూనీగల్ని సూదుల్తో పొడిచి ఆడుకొని వుంటారు, లేదా సూదుల్లాంటి మాటల్తో యితర్ల మనసుల్ని గుచ్చి బాధపెట్టి వుంటారు — అనుకోవాల్సిందే!



అంతకంటే పెద్ద పాపాలు చేసిన వాళ్ళకు ఆపరేషన్లు తప్పనే తప్పవు. ఆ లెక్కలో ప్రపంచంలో ప్రతి మానవుడూ అనుభవించినట్లే యీ పుణ్యపాపాలకు సంబంధించిన కష్టసుఖాలు సినిమా నటీనటులు నిత్యజీవితంలో అనుభవిస్తూనే వున్నారు. కాని సినిమా నటీనటులు అనుభవించే సుఖాలూ, కష్టాలూ చాలా వరకు పూర్వజన్మలో చేసిన పూర్వ పాపాలేనని తేలిపోయింది.

ఎందుకంటే, నటీనటుల్లో కొందరు నిన్నమొన్నటిదాకా అడ్రెస్ లేకుండా వున్నవాళ్ళు చాలావరకు పూర్వపుణ్యంతోనే సడన్‌గా అదృష్టం పట్టి అందలం ఎక్కారని కొందరి అభిప్రాయం.

వాళ్లు అలా అనుకోవడంలో అర్థం లేకపోలేదు.

ఒక గొప్ప నటుడో, లేక నటియో, ఒకప్పుడు చాలా బీదస్థితిలో వున్నప్పుడు అసలు ఆ వ్యక్తి యింతటి ఉన్నతస్థితికి రావడం అనేది కలలోకూడా అనుకోని వాళ్లు యీరోజు అదే వ్యక్తుల ముందు చేతులుకట్టుకొని నిలబడాల్సి వచ్చింది.

అంతేకాదు! యింకా వాళ్ల 'ఆర్గ్యుమెంట్' ఏమిటంటే, అలా సడన్‌గా పైకి వచ్చిన నటీనటుల కంటే మేమేం తీసిపోయాం!...మాకూ కాస్తోకూస్తో మేకప్‌కి సరిపడే అందంవుందీ, ఆకారంవుందీ! ...చెప్పిస్తే డైలాగులు మేమూ చెప్తాం, పాటపాడే అవసరం అసలు లేదాయె! వెనక పాడేవాళ్లు వేరే వుండనేవున్నారు! యిక లేనిదేమిటి! అంటూ కడుపు మంటతో వాళ్లు గింజుకునేప్పుడు వాళ్ళు అన్న పూర్వపుణ్యం బాపతు 'లక్కే నటీనటులకు కొట్టిందని నమ్మాల్సి వస్తోంది! కాని పూర్వపుణ్యంతో అందలా లెక్కినా, పూర్వ పాపాల బాపతు నరక బాధలూ నటీనటులు అనుభవిస్తుండే విషయం, పైవాళ్ళు నమ్మరు! వాళ్లకేం గాడా! లక్షల్లక్షలు సంపాదించి, మేడలూ, కార్లూ కొనుక్కొని హాయిగా లైఫ్ ఎంజాయ్‌చేసే వాళ్ళకి బాధలేంటి ...?' అంటారు పైగా. దానికి కారణం సినిమావాళ్లు పూర్వపుణ్యం మాత్రం 'యీస్ట్‌మెన్ కలర్'లో కనిపించడంవల్ల "బ్లాక్ అండ్ వైట్‌లో" ఏడ్చే పూర్వ పాపాలు ఆ కలర్ వెనకాల మరుగుపడి పోతున్నాయ్...

అసలు సినిమావాళ్లకు యీ జన్మలో పనికట్టుకుని పాపాలు చేసే టైమ్‌లేదు... ఎందుకంటే ఒక్కొక్కళ్లు యిరవై ముప్పై పిక్చర్ల షూటింగ్స్‌లో చావటానికికూడా తీరికలేనంత బిజీగా పని చేస్తున్నారు పాపం!

యిక యీ జన్మలో నటీనటులు చేసే పాపాలేమైనా వుంటే సినిమాల్లో నటించడంలో చేసే పాపాలే!...

అత్తగారి వేషం వేసి కోడల్ని కొట్టి, తిట్టి హింసించడమో; మామగారి వేషంలో అల్లుణ్ని అవమానించి అనరాని మాటలు అనడమో, విలన్ వేషంవేసి హీరోని చంపబోవడమో! హీరో చస్తే కథ పాడవుతుంది గనక డైరక్టర్ చంపమన్న వనికిమాలినవాళ్లను చంపినట్టు చావచితక్కొట్టడమో! ... వేంప్ కారక్టర్‌లో భార్యాభర్తల మధ్య ప్రవేశించి కాపరాలు పాడుచేయడమో! యిత్యాది నటనలో చేసే పాపాలుకూడా కావాలని చేయక పోయినా కాస్తోకూస్తో పాపాలే గనక వాటి బాపతు నరకబాధలు వెంటనే అనుభవించేయాలి గనక, అవి భరించరాని బాధలుగా కాకుండా అందమైన బాధలుగా ఏర్పాటుచేశాడు దేవుడు...

ఆ బాధల్లో మొదటిది సినిమాల్లో నటించే ప్రతి నటీనటుడూ తలమీద పెట్టుకొనే విగ్గు! ఆ విగ్గు అందంకోసమే తయారుచేస్తున్నారు! తలమీద విగ్గు పెట్టగానే ఆర్టిస్టులు అందంగానే కనిపిస్తారు! కాని ఆ విగ్గు పెట్టుకుని, అన్ని గంటలసేపు నటీనటులు పడే అవస్థకంటే ఆ విగ్గు తీసేశాక ఉడికి పోయిన తలను పిచ్చిగా బరబర గోక్కునే దృశ్యం చూస్తే ఎవరైనాసరే అయ్యో పాపం అనక మానరు!

అసలు విగ్గెందుకు! మామూలుగావున్న జుట్టుతో నటించగూడదా! అనొచ్చు ఎవరైనా!...నిజమే!...ఒకప్పుడు మగ వాళ్లు మాత్రమే ఆయా పాత్రలకు తగినట్లు విగ్గు ధరించేవారు. తర్వాత రానురాను జుట్టు ఒత్తుగాలేని ఆడామగా విగ్గులు ఉపయోగిస్తూ వచ్చారు...... ప్రస్తుతం జుట్టువున్న కుర్రపిల్లలుగూడా విగ్గులు ధరించడం ఫేషన్‌గా తయారయింది అంతటా!...తలమీద కాకిగూడులాంటి ఆ బొంత వేసుకుని బాధ పడుతూ ఎందుకా అందం! అనొచ్చు ఎవరైనా! అమ్మా! ఎంతమాట!... అందమే ఆనందం ఆనందమే జీవిత


మకరందం!...అన్నారు పెద్దలు!... అందువల్ల విధిలేక తలమీద జుట్టు తక్కువ!' వుండి విగ్గుపెట్టుకొనేవాళ్ళకీ, జుట్టు బాగావుండి అందంపేరుతో తల మీద విగ్గు తగిలించుకొనేవాళ్లకి కూడా యీ జన్మలో నటించడంలో చేసే పాపాలే యీ రూపంలో బాధిస్తున్నాయని తీర్మానించాల్సి వస్తోంది మరి!...

కొందరి తలలు రాగిచెంబుల్లా బట్ట తలలైనప్పుడు అందమైన కుర్రజమీందారు వేషం వేయాల్సి వచ్చినప్పుడు ఉంగరాలజుట్టు విగ్గు తగిలించుకోక తప్పదు గదా!...అలాగే బాలెంతరాలి తలలా జుట్టంతా వూడిపోయిన ఆడది అజంతాముడితో అందంగా కనిపించాలంటే విగ్గే శరణ్యం!...

అందంకన్నా ఆకారం వికారంగా కనిపించకుండా వుంటానికే విగ్గుని ఆశ్రయించాల్సి వస్తోంది, కొందరు నటీనటులు!...

ఒక్కసారి విగ్గు తలమీద వున్నప్పుడు తెలీని చీకాకు బయల్దేర్తుంది... ఏ పేనో పొరపాటున విగ్గులో చేరిందంటే యిక గంగవెర్రు లెత్తుతాయి!... కాని తల బరబర గోక్కోడానికి ...సర్కస్ డేరాకి నాలుగు వేపులా మేకులు కొట్టినట్లు, విగ్గు తలమీద పెడుతూనే అది కదలకుండా వుండటానికి అన్నివేపులా పిన్నులు గుచ్చి అష్టదిగ్బంధం చేస్తుంది, హేర్‌డ్రస్సర్ హేమ!...

మేకప్ అవుతూనే తలమీద విగ్గు పెట్టడానికి వచ్చే హేర్‌డ్రెస్సర్ చిత్రగుప్తుడి చెల్లెల్లా కనిపిస్తుంది...తలమీద విగ్గు పెట్టకముందు బాగా నవ్వుతూ మాట్లాడేవాళ్ళు విగ్గుపెట్టగానే ఒక విధంగా మారిపోతారు. అంతకుముందు మాట్లాడే తీరు వేరు! విగ్గు పెట్టాక మాట్లాడే తీరులో చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. ఎండాకాలంలో మరీనూ!




తెరమీదనేగాక నిత్యజీవితంలో గూడా నటించే నటీనటులైతే ఆ తేడాలు కనిపించక పోవచ్చుగాని, ఎండాకాలంలో షూటింగ్స్ వున్నప్పుడు యీ విగ్గు పెట్టుకోడం అనేది నరకబాధే! తలకీ విగ్గుకీ మధ్య గాలిపోక చెమట పడుతుంది. గోకడానికి వీల్లేదు! తలలో ఏదో జరజర పాకినట్లు దురదపెడుతుంది. ఆ సమయంలోనే డైరక్టర్ షాట్ గురించి చెప్తూ, డైలాగ్స్‌లో చేయాల్సిన యాక్షన్ గురించి చెప్పడానికి వస్తాడు. ఒళ్లు మండుకొస్తుంది. అతను చెప్పేది బుర్రలోకి పోవడానికి విగ్గు అడ్డుపడుతుందనే విషయం ఎలా చెప్పడం! వింటున్నట్లే నటిస్తూ పొడుగాటి పిన్నుతీసి తలలో దురద పెట్టినచోట నైస్‌గా గుచ్చుతూ, లేని చిరునవ్వుతో, తెచ్చుకున్న వినయంతో వినడం. కాని తలకీ తలమీద తలకీ జరిగే పోరాటంలో బయల్దేరే చీకాకు అతను చెప్పేది ప్రసన్నంగా విననివ్వందే!

ఒక్కసారి ఒక డైరెక్టరు ఎవరితోనో అంటున్నాడు, 'పాపం యీ ఆర్టిస్టులకి యీ విగ్గులబాధ లేకపోతే యాక్టింగ్ మీద మరి కాస్త బాగా కాన్‌సన్‌ట్రేట్ చేస్తారేమో' అని. ఆ మాటల్లో సత్యం లేకపోలేదు. అనుభవంమీద వచ్చిన మాటే అది.

తలమీద విగ్గున్నప్పుడు ఒక్కక్షణం 'ఫేన్' లేకపోతే పిచ్చెత్తుతుంది. ఆ సమయంలో ఎవరు ఏమి చెప్పబోయినా చెడ్డ చిరాకు కలుగుతుంది. అవతలివాళ్లు అది గమనించి వదిలేస్తే ఫర్వాలేదుగాని, లేకపోతే చిరాకు ఎక్కువయ్యే అవకాశా లున్నాయి. ఆ చిరాకు యాక్టింగ్‌మీద కాస్తో కూస్తో కనబడుతుంది. తప్పదు. అలాంటప్పుడు ఆ చిరాకువల్ల యాక్షన్ చెడనూవచ్చు, రాణించనూ వచ్చు. ఏ భక్తిరసమో, ప్రేమరసమో అయితే రక్తికట్టడం కష్టం! కాని అది ఎవర్నయినా కొట్టడమో తిట్టడమోలాంటి రౌద్ర భయానక రసాలు అద్భుతంగా రక్తికడతాయి. కారణం తలమీద చిరాకు!

ఎండాకాలం! తలకీ, విగ్గుకీ మధ్య గాలిపోక ఉక్కపోయడం! ఆ చిరాకులో డైలాగులు మర్చిపోవడం, ఒక్క షాటు పది రీటేకులు చేయడం! ఒక్కోసారి పదికాస్తా యిరవైరీటేకు లవుతూంటాయి! కారణం ఎదుటి ఆర్టిస్టు మగవాడైతే అతని తలమీద విగ్గుతోబాటు మీసం, గడ్డం కూడా అంటించుకొచ్చాడో చచ్చాడే. డైలాగ్స్‌మాట దేవుడెరుగు, ముందు అసలు ఎదుట ఎవరుందీ కూడా మర్చిపోయేంత మతిపోయి మరో పది రీటేకులు అతను చేస్తాడు! అతనీ

దిక్కుమాలిన పల్లెటూళ్లో వాళ్లకో మేడ ఉందిట. ఒక డొక్కుకారు కూడా ఉందిట. పిల్లవాడు ఇంటరు చదువుతూ, ఆరోగ్యం చెడి చదువు చాలించాడుట; ఇక చదవడట! కుర్రవాడు తల్లి దండ్రుల్ని విడిచి బస్తీలోగాని, పట్నంలోగాని కాపరం పెట్టడుట. పిల్లవాణ్ణి సీత చూసింది. బాగానే ఉన్నాడు. ఏం లాభం? అతను వేసుకున్న గుడ్డలూ, ఆ పల్లెటూరి చాకలి చేసిన చలువా చూస్తే సీతమ్మ గుండె జారిపోయింది. (సీత గుండె చాలా నున్నని ప్రదేశంలో ఏర్పాటు చేయబడింది.)

సీతమ్మతల్లి ససేమిరా అనటం చూసి తల్లిదండ్రులు ఆ సంబంధం వొదులుకున్నారు. కాని మంచి సంబంధం పోయిందని గునిశారు. పరాయివాళ్ళుకూడా ముక్కుమీద వేలేసుకుని, సీతకేసి వింతగా చూశారు, పచ్చ చీరమీద ఎర్ర జాకెట్టు వేసుకుంటే చూసినట్లుగా.

అయితే ఏం? తాను ఆ సంబంధం తిప్పెయ్యడం ఎంతో తెలివయిన పని అని ఒక్క నెలలోపుగా రుజువయింది. ఎవ్వరూ అనుకోకుండా, తలవని తలంపుగా, దేవుడు పంపించినట్టు ఒక నాటి ఉదయం సీత తండ్రితో ఏదో మాట్లాడుతుండగా ఒక కుర్రాడు లోపలికి నడుచుకుంటూ వచ్చాడు. చాలా సన్నగా, చాలా పొడుగ్గా, నాజూగ్గా ఉన్నాడు. సన్నని చురుకైన మొహమూ, ముక్కూ, పెద్ద కళ్ళూ, విశాలమైన నుదురూనూ. పాతికేళ్ళుండొచ్చు. చాలా ఖరీదైన పామ్‌బీచ్ సూట్ వేసుకున్నాడు. ఈవెనింగ్ హాట్ తీసి చేతిలో పట్టుకుంటే జుట్టు నిగనిగలాడుతున్నది. కాలి బూట్ జుట్టుతో పోటీచేస్తున్నది.

అతన్ని చూస్తూనే సీతమ్మతల్లి, "వీడే నా మొగుడు" అనుకుంది. మరుక్షణంలోనే తేలిపోయింది, అతనూ ఆ పనిమీదే వచ్చాడని.

సీత తండ్రి కూర్చోబెట్టి అతన్ని అనేక ప్రశ్నలు వేశాడు. అతను కలకత్తాలో ఉద్యోగం చేస్తూ మద్రాసుకు బదిలీ అయినాడు. రెండువందల యాభై జీతం. కాకినాడలో ఒక ఇల్లుంది, అయిదారు వేలు చేస్తుంది. అక్కడికి పదిమైళ్ల దూరంలో అతనికి పన్నెండెకరాల ఆస్తి ఉంది. తల్లిదండ్రులు లేరు. అన్నదమ్ము లెవరూ లేరు. ఒక చెల్లెల్ని పట్నమే ఇచ్చారు. ఇవాళో రేపోవచ్చి పిల్లను చూస్తుంది.

తండ్రి సమ్మతి వేరే అడగనవసరం లేకపోయింది. జాతకాలూ అవీ చూసుకున్నారు. కృష్ణరావు బావగారే స్వయంగావచ్చి ముహూర్తమూ అదీ నిశ్చయించుకున్నాడు పట్నంలోనే పెళ్ళి వైభవంగా జరిగింది.

పెళ్ళిఅయిన మర్నాడే సీత భర్తతో సినిమాకు వెళ్ళటానికి ప్రయాణమయింది కాని అతను బీచికి వెళదామన్నాడు. సీత సీతాకోకచిలకలాగా ముస్తాబయింది. కాలి నడకనే ఇద్దరూ శాంతోమ్ బీచికి ప్రయాణమైనారు. దారి పొడుగూతాను అందరి కళ్ళు తమమీదే ఉన్నాయనుకున్నది సీత. కాని అతను మాత్రం తనకేసి చూసిన పాపాన పోయినట్లులేదు. తన అలంకరణం గురించి ఏదన్నా అంటాడనుకున్నది.

ఇసుకలో కూచుందామన్నాడు కృష్ణారావు. చేతి రుమాలు అతనివ్వక పోవటం చూసి సీతే అడిగింది.

"ఫరవాలేదు కూర్చో" అన్నాడతను. "నే నట్టే చూస్తున్నాను. మనకు నిజమైన ప్రతిబంధకాలు ఈ ఖరీదైన చీరెలూ, ఈ దిక్కుమాలిన నాగరికతానూ. నాకీ జీవితంతో విసిగెత్తిపోతుంది. ఈ ఉద్యోగం మానివేస్తాను. మా పల్లెటూరు వెళ్ళి పొలం చేసుకుంటూ హాయిగా కాలం గడుపుదాం. నేను కవిత్వం రాస్తాను. నువ్వు పాలు పితుకుదువు గాని!" అన్నాడు కృష్ణారావు.

"చాల్లెండి!" అన్నది సీత.

అతను సీతకేసి ఆశ్చర్యంగా చూసి, "ఎగతాళిగాదు. వారం రోజుల క్రితమే ఉద్యోగానికి రాజీనామా పెట్టేశాను... నిజానికి చూడు, ఈ ట్రాముల గోల మధ్య, ఈ బస్సుల హడావుడిలో, ఈ పట్నపు ఉక్కిరి బిక్కిరిలో మనం జీవించుటమనేదే మరిచిపోతున్నాం. నేను హాయిగా చొక్కావిప్పదీసి ఆరుబయట తిరిగి ఎన్నేళ్ళయిందో! ఈ పట్నంలో ఆరుబయలేదీ! మనం గాలంటే ఏమిటో ఎరుగుదుమా? వొంటికి తగిన పనీ, తిండికి తగ్గ ఆకలీ, శరీరానికితగ్గ విశ్రాంతీ లేక మన కానందమంటే ఏమిటో కూడా తెలీకుండా పోయింది. ఈ మనుషులు చూడు సాయంకాలం కాగానే ఎవరో తరిమినట్టు ఈ బీచికొచ్చి కూచుని మళ్ళీ కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి పోతారు. గంట కొట్టగానే భోంచేస్తారు. గంట కొట్టే లోపల ఆఫీసులో ఉంటారు సాయంకాలం ఆరుగంటలకల్లా సినిమా చూసే అభిలాష తెచ్చుకుంటారు. ఫలాని ఆదివారంనాడు నాలుగున్నరకు అరియకుడి రామానుజయ్యంగారి పాటమీద మనస్సు పోనిచ్చుకుంటారు. వీళ్లలో ఎంతమంది కవిత్వం చదివారో కనుక్కో! వీళ్ల ఎదుట సౌందర్యం తాండవించినా గుర్తించలేరు టిస్యూ చీరెలూ, ఫేసుపౌడరూ మించిన అందం వీళ్ళకి కనిపించదు. ఆ అందం దురదృష్టవశాత్తూ ఆనంద మిచ్చేది కాదు—బాధిస్తుంది!..."

కృష్ణారావు ఏమేమిటో చెప్పుకుపోతున్నాడు. సీతకి మాటలేమీ వినపించటంలేదు. సీతమ్మతల్లి గుండె ఈసారి ఎంత జారిందంటే ఆమె కళ్లు నీటితో నిండి ఏమీ కనిపించటం లేదు. ఆమె చెవులలో ఏదో హోరు పుట్టి ఇంకేమీ వినిపించటంలేదు...... పాపం సీతమ్మ తల్లి!—